ప్రజాశక్తి

సోమవారం 21 ఏప్రిల్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక ఎసి సుబ్బారెడ్డి స్టేడియం లో ఆదివారం ఉదయం నెహ్రూ యువ కేంద్ర ,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.. ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నుంచి ఈ ర్యాలీ దాదాపు 2కిలోమీటర్ల నిర్వహించారు. సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్య అతిధులుగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి యతిరాజ్ పాల్గొని ఈ ర్యాలీ లో పాల్గొన్నారు

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లూరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..!

సింహపురిలో ప్రశాంతి వాతావరణలో తీసుకురావాలని, దోపిడీలు, దొంగతనాలు, రౌడీలు, హత్యలను అరికట్టాలని ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఇటీవల వరుస హత్యలు, దోపిడీలు, దొంగతనాలకు నెల్లూరు కేంద్రంగా మారింది.. చిన్న చిన్న విషయాలకే రాత్రి, పగలు తేడా లేకుండా హత్యలు చేస్తున్న విషయం తెలిసింది.. కోర్టులు, రాజకీయ నేతలకు బయపడి పోలీసులు మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు.. ఈ నేపథ్యంలో పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఏర్పడింది. వరుసగా మీడియాలోనూ, పత్రికల్లోనూ ప్రత్యేక కథనాలు ప్రచురి తమైయ్యారు. రాష్ట్ర హోం మంత్రి,. అనిత, డిజిపి సీరియర్‌గా తీసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఇద్దరు సిఐలకు విఆర్‌కు పంపారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, శాంతి భద్రతలు కాపాడాలని, రౌడీయిజనాన్ని అరికట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. డిజిపి ఆదేశాలతో పోలీసు శాఖ కదలింది. నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టింది. ఎఎస్‌పి, డిఎస్‌పి, సిఐ, ఎస్ఐలు అందరూ రోడ్ల మీదకు వస్తున్నారు. రాత్రి 9 నుంచి 11 గంటల వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాత్రుల్లో గస్తీ పెంచారు.. ఎక్కడెక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో ఆరా తీస్తున్నారు. హోటళ్లు.. వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

- ◆పోలీసుల నిర్లక్ష్యంపై హోం మంత్రి సీరియస్
- ◆దోపిడీలు, హత్యలను అరికట్టాలని ఆదేశాలు
- ◆నేరస్తులపై నిఘా పెట్టిన ఖాకీ

రాత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఎఎస్‌పి సౌజన్య

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో యువత పెడ్రోవపడుతోంది.. చదవుకొని ఏ పనిచేయకుండా మద్యం, మత్తు పానియాలకు అలవాటు పడి రౌడీయిజం చేస్తున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒకరో ఇద్దరు రౌడీలుగా చలామణి అవుతుండేవారు. పోలీసులు వారి కదలికపై ప్రత్యేక నిఘా పెట్టేవారు. ఎస్‌బి, ఇంటల్‌జెన్స్ ఉన్నధికారులకు సమాచారం ఇచ్చేవారు. ఇప్పుడు ప్రాంతానికి ఇద్దరు ,ముగ్గురు రౌడీ షీటర్లు తయారైయ్యారు. ప్రధానంగా యువత కత్తులు పట్టుకొని హల్‌చల్ చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లోని కొందరు యువకులు వ్యవసనాలకు బానిసలై ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన హత్యలు శివారు ప్రాంతాల్లోనే జరిగాయి. ఆయా ప్రాంతాల్లో కొన్ని రాజకీయ పార్టీల చోటా నాయకులు ఈ తరహా వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారు. పోలీసులు జోక్యం చేసుకున్నా వెంటనే ‘మా వారు అంటూ ఫోన్లు వెళ్లిపోతున్నాయి. ‘మాకు నాయకులు సపోర్టు ఉందటూ రెచ్చిపోతున్నారు. ఏకంగా కొందరు పోలీసులను బెదిరించే స్థాయికి వెళ్లిపోయారని తెలుస్తోంది. ఇటీవల కొందరు వ్యక్తులు మారణాయుధాలు పెట్టకొని తిరుగు తున్నారు. ఎవరితో మాట్లాడితే ఏం సమస్య వస్తుందోనని భయం అందరిలో కనిపిస్తోంది. సాధారణ ప్రజలు ఏమీ పట్టించుకోవడం లేదు. రాత్రి , పగలు తేడా లేకుండా తాగుబోతులు రోడ్ల మీద వీరంగం సృష్టిస్తున్నారు. కార్లు, స్కూటర్లు, లారీలు అడ్డగించి గొడవలకు దిగుతున్నారు. ఇటీవల నెల్లూరు నగరంలో వరుసగా జరిగిన హత్యలు రౌడీ షీటర్లు, దొంగలే. కౌంటర్ హత్యలు జరిగాయి. ఇది ఇంతటితో ఆగేలా కనిపించడం లేదు. ఇది కాకుండా చిన్న చిన్న విషయాలకు మాట్లాడితే కత్తులకు పనిచెబుతున్నారు.. నెల్లూరునగరంలో ప్రధానంగా శివారు ప్రాంతాలు, పొదలకూరు రోడ్డుతోపాటు అనేక ప్రాంతాలు ఇందుకు కేంద్రాలుగా మారుతున్నాయి. సాయంత్రానికి మాగుంట లేవుట్, చిల్డ్రన్స్‌పార్కు, కెవిఆర్, గాంధీ బొమ్మ ప్రాంతాలకు వస్తున్న ముఠాలు రాత్రికి తమ ప్రాంతాల్లో చక్కర్లు కొడుతున్నారు.

హోం మంత్రి సీరియస్

నెల్లూరు నగరంలో ఇటీవల వరుస హత్యలు అత్యంత కిరాతంగా జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా రౌడీ షీటర్లు చనిపోతున్నప్పటికీ నగరంలో ప్రశాంత వాతావరణ దెబ్బతింటుంది. వరుస హత్యల నేపథ్యంలో రాష్ట్ర హోం మంత్రి అనిత, డిజిపి సీరియస్ అయినట్లు తెలిసింది. మీడియాలోనూ నెల్లూరు నగర పరిస్థితులపై ప్రత్యేక కథనాలు వచ్చాయి. ఎస్‌పి కృష్ణకాంత్ సెలవులో ఉన్నారు. రెండు,మూడు వారాల్లో నెల్లూరులో పరిస్థితిని కంట్రోల్ చేయాలని , ఎక్కడా రౌడీషీటర్లు, దొంగలు కనిపించకూడదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఎఎస్‌పి సౌజన్య, నగర డిఎస్‌పి సింధుప్రియ, నెల్లూరు రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావుతోపాటు సిఐ, ఎస్ఐలు గస్తీ తిరుగుతున్నారు. రోడ్లమీదకు వచ్చిన వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు. స్కూటరీకు సరైన కాగితాలు లేకపోయినా, అనుమానం వచ్చిన అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలిస్తున్నారు. ఎవరి సిఫార్సులు పట్టించుకోవడం లేదు. తప్పుచేస్తే శిక్ష తప్పదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి 9 నుండి 11 గంటల వరకు ప్రత్యేక నిఘా పెడుతున్నారు. కేవలం ఆ సమయంలో కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప నేరస్తులను కట్టడి చేయలేమని చెబుతున్నారు. ఏయే ప్రాంతాల్లో రౌడీ షీటర్లు, ఆకతాయిలు వారి కదలికపై నిఘా పెట్టనున్నారు. విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో 9.30 గంటలకు షాపులు, 10.30 గంటలకు హోటళ్లు మూతపడుతున్నాయి. నెల్లూరు నగరంలో మాత్రం రాత్రి 12 నుంచి 1 గంట వరకు హోటళ్లు నడుపుతున్నారు. తెల్లవారిజామున బిరియాని సెంటర్లు 4 గంటలకు షాపులు తెరుస్తున్నారు. కుటుంబసభ్యులు, సాధారణ వ్యక్తులు ఎవ్వరూ రాత్రి 12 గంటలకు హోటళ్లకు వెళ్లరు. రాత్రి 11 గంటల వరకు మద్యం సేవించి, అటు తర్వాత బిరియాని సెంటర్లకు వెళ్లి భోజనం చేసి రాత్రుల్లో కలయతిరుగుతున్నారు. వీటిపై నిఘా పెట్టనున్నారు. వాహనాలు పట్టుకొని ,కేసులు నమోదు చేస్తేనే నేరాలు తగ్గుముఖం పట్టవు. ఒక ప్రణాళిక ప్రకారం పోలీసులు వ్యవహరిస్తే నేరస్తులను కట్టడి చేయవచ్చు. రెండు, మూడు వారాల్లో నగరంలో అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఇది జరిగితే నెల్లూరు ప్రశాంతంగా ఉంటుంది. లేదంటే నెల్లూరు అల్లర్లకు నిలయంగా మారుతుంది. పోలీసులు ఏం చేస్తారో ఏలా చేస్తారో చూడాలి.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

వక్ఫ్‌చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి

- ◆22న జిల్లా స్థాయి సదస్సు
- ◆లౌకిక, ప్రజాస్వామిక వాదులు ఏకం కావాలి
- ◆వామపక్షాలు పిలుపు

మాట్లాడుతున్న వామపక్ష పార్టీల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణకు అనుకూలంగా చట్టాన్ని అమలు చేయాలన్న ఆలోచన తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు ప్రకటించారు. ఆదివారం నగరంలోని దొడ్ల రామ చంద్రారెడ్డి భవన్‌లో వామపక్ష పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మధ్య విద్వేషాలు, విభజన సష్టించేందుకు నిరంతరం ప్రయత్ని స్తున్నారు. 370 ఆర్టికల్, పౌరసత్వ చట్ట సవరణ లాంటి అనేక ప్రయత్నాలు కొనసాగించిందన్నారు. దానిలో భాగంగానే నేడు వక్ఫ్ చట్ట సవరణలను వేదిక మీదకు తీసుకొచ్చిందన్నారు. భారత రాజ్యాంగ ఫలాల దేశంలో నివసించే ప్రతి పౌరుడికి సమానంగా అందాలని నాటి స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని భారత రాజ్యాంగంలో నింపి లౌకిక కూర్పును భారతదేశానికి అనుగుణంగా నాటి పాలకులు చేసినట్లు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ,తిలోదకాలు ఇచ్చి భారత ప్రజల మధ్య విచ్ఛిన్నకరమైన విభజన రేఖను సష్టించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఎస్ యు సి ఐ జిల్లా నాయకులు బసవరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్.రషీద్ పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్ లో ‘ఆక్స్‌ఫర్డ్’ విద్యార్థుల ప్రతిభ

అభినందనలు తెలిపిన ఎంఎల్‌ఎ ‘ఇంటూరి’

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 19న విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమి విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. అత్యుత్తమంగా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు కాటా వేణుగోపాల్ (96), పొన్నగంటి యశ్వంత్ (312), షేక్ జబీర్ సుల్తాన్ (2946),ఎ విష్ణు ప్రియ -(3370),పి అశోక్ (5597), బొమ్మిశెట్టి హర్షిత(11142), ఎపార్థు (14542), వంద మందికి పైగా జెఇఇ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆ విద్యార్థులను, యాజమాన్య సిబ్బందిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,కళాశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

‘నక్షత్ర అకాడమి’కి ఉత్తమ ర్యాంకులు

ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థలో సంచలన విజయాలకు ఆల్ ఇండియా స్థాయిలో కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన నక్షత్ర ఐఐటి జేఈ ఈ అకాడమీ శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 పరీక్ష ఫలితాల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిందని కళాశాల డైరెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో ప్రకాశం జిల్లాలోని 99.497,96.57 టాప్ పర్సంటేజ్ తో మరో చరిత్ర సష్టించిన తమన నక్షత్ర ఐఐటి జేఏఈ విద్యార్థులు పి. స్పందన 99.49 శాతం 924 ర్యాంకు సాధించి జిల్లా మొదటి స్థానం కైవసం చేసుకున్నారన్నారు. డి.ఇందు 96.57శాతం 7259 ర్యాంకు ఏ. మానస 94.62శాతం 11491 ర్యాంకు కె .ప్రదీప్ 91.40శాతం 25187 ర్యాంకు డి.హర్షవర్ధన్ 89.31శాతం ర్యాంకు 22894 ఎస్ .భరద్వాజ 86.36%శాతం ర్యాంకు 29192 ఎన్. పూజిత 84.25%ర్యాంకు 22894 ఎస్ .భరద్వాజ 86.36శాతం ర్యాంకు 29192 ఎన్. పూజిత 84.25శాతం 30116 ర్యాంకు కె.శ్రీజ 81.69 శాతం 81.69 ర్యాంకు 33603 వి . ముఖేష్ 81.50 శాతం ర్యాంకు 15677 ఎస్ .మైథిలి 80.30శాతం 102329 ర్యాంకు జేఈఈ అడ్వాన్సుడు-2025 క్వాలిఫై అయిన విద్యార్థులకు పదిమంది ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యా సంవత్సరం గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు అభినందనలు తెలిపారు. నక్షత్ర ఐఐటి జేఈఈ అకాడమీ డైరెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

హక్కుల కోసం పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి -గుడ్లూరు : సిఐటియు ఆధ్వర్యంలో వచ్చే నెల 1న జరిగే మేడేను పురస్కరించుకుని కార్మికుల హక్కుల కోసం కార్మికవర్గం పోరాడాలని సిఐటియు మండల కమిటీ కార్మిక వర్గానికి ఆదివారం పిలుపునిచ్చింది. గుడ్లూరు ఉన్నత పాఠశాల ఆవరణంలో సిఐటియు మండల అధ్యక్షురాలు షేక్ పద్మజ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి కె వెంకయ్య మాట్లాడారు. మే 1న జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం వేతనం 26000 ఇవ్వాల న్నారు. ఇంకా సిఐటియు మండల అధ్యక్షురాలు ఎస్కే పద్మజ మాట్లాడారు. ఆటో యూనియన్ నాయకులు ఓంకారం రమణయ్య శివ నారాయణ చేవూరు సైమన్ ఆశ యూనియన్ నాయకులు పి లక్ష్మీ కుమారి ఎన్ శేషమ్మ తులసి మాధవి డివైఎఫ్ఐ మండల నాయకులు గుత్తి మల్లికార్జున సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య ఐద్వా మండల నాయకురాలు సుంకర విజయలక్ష్మి పొట్లూరు అనూష ఉన్నారు.

సిఐటియు మండల కమిటీ సమావేశ దృశ్యం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీలో చెన్నపల్లి పాలెం, జిల్లా పరిషత్ హై స్కూల్ మైదానంలో ఆదివారం నుంచి క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభమయ్యాయి. బాబాసాహెబ్ అం బేద్కర్ 135 వ జయంతిని పురస్క రించుకొని మహాలక్ష్మి పురం ప్రిమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ మొదలుపెట్టారు. ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ఊటు కూరు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికె ట్ టీమ్ ప్రతినిది ఊటుకూరు ధర్మదేవ్, ఈ క్రికెట్ క్రీడా పోటీల ప్రాధాన్యతను తెలిపారు. చింత సుమన్, కైలాసం రాజా, ఊటుకూరు అవినాష్ ఉన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించండి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : శాంతి భద్రతలపై పోలీసులకు కూటమి నేతలు వినతిపత్రం అందజేశారు. టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, జనసేన సర్వేపల్లిని యోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, ఎఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, మండల అధ్యక్షుడు అంకెం సందీప్, రాయపు పవన్, నాసిన గణేష్ తదితరులు ఈ నెల 18న తోటపల్లిగూడూరు పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఒక వినతి పత్రం అందజేశారు. ‘మండలంలో ఆకతాయిలు మద్యం, గంజాయి సే వించి, మారణాయుధాలతో వాహనాల్లో తిరుగుతున్న ట్లు తమ దష్టికి వచ్చిందని, దీంతో పోలీసులు క్షుణ్ణం గా తనిఖీలు చేసి వాహనాలలో మారణాయుధాలు వుంటే చర్యలు తీసుకోవాలని శాంతి భద్రతలను కాపా డాలని అందులో ఉంది. ఇది శాం తి భద్రతలను కాపాడే విషయంలో పోలీసులు విఫలం అవుతున్నారని కూటమి నేతలు తమ అభిప్రాయాన్ని వినతి పత్రం ద్వారా చెప్పకనే చెప్పడం గమనార్హం. అదే అభిప్రాయాన్ని కూటమి ప్రతినిధులు మీడి యా ద్వారా కూడా వ్యక్తం చేశారు.

ఎస్‌సి వర్గీకరణ ఆర్డినెన్స్‌ను తిరస్కరించండి..

ప్రజాశక్తి-కందుకూరు : రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్‌సి వర్గీకరణ ఆర్డినెన్స్‌ను తిరస్కరిస్తూ ఆ ప్రతులను కందుకూరు లో ఆదివారం మాల సంఘాలు, ఉద్యోగ సంఘాల జేఏసీ, జిల్లా కమిటీ డివిజన్ కమిటీ చించి వేసి నిరసన తెలిపాయి. . వర్గీకరణ ఆర్డినేన్స్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లింగాబత్తిన బ్రహ్మయ్య, కట్టా రమేష్ ఉన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

తోటపల్లిగూడూరు : మండలంలోని క్రైస్తవ ఆరాధనా మందిరాలలో ఆదివారం ఈస్టర్ పర్వదినం వేడుకలు అ త్యంత ఘనంగా జరిగాయి. ఫెలోషిప్ ఆఫ్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ ల చైర్మన్, పాస్టర్ కుందవారం బాబి ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, నెల్లూరు రూరల్ మండలాల్లోని చర్చిలలో ఈస్టర్ పర్వదినం వేడుకలు జరిగాయి. పాస్టర్ ఇమ్మానుయేల్ సందేశమిచ్చారు.

కోవూరు చక్కెర పరిశ్రమను పునరుద్ధరించాలి

అఖిలపక్ష రైతు సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : కోవూరు సుగర్ ఫ్యాక్టరిని సహకార రంగంలోనే యథావిధిగా కొనసాగించాలని, ఎన్నికల సమయంలో ప్రస్తుత సిఎం నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీని అమలు నిలబెట్టుకోవాలని అఖిల పక్ష రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో చెరకు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రతి నిత్యం 1250 టన్నుల చెరకు క్రషింగ్ సామర్థ్యంతో 1979లో కోవూరులో సుగర్ పరిశ్రమ స్థాపించగా దినదినాభివృద్ధి చెందుతూ 2003 నాటికి రోజుకు 2500 టన్నుల చెరకు క్రషింగ్ చేసే స్థాయికి చేరిందన్నారు. పాలక వర్గంతో నడుస్తున్న సుగర్ పరిశ్రమకు ఎన్నికలు నిర్వహించకుండా నాటి ప్రభుత్వ అధికారుల పాలనలో పరిశ్రమ కార్యకలాపాలు సాగించే విధంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ క్రమంలో 2003లో అప్పటి అధికారి అవినీతి అక్రమాల కారణంగా సుగర్ పరిశ్రమను ప్రభుత్వం మూసి వేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ఆ సమయంలో అఖిల పక్ష రైతు సంఘాల నాయకులు ఆందోళన ఫలితంగా 2006లో సుగర్ పరిశ్రమ తిరిగి క్రషింగ్ ప్రారంభించిందన్నారు. తిరిగి మళ్లీ 2013లో పరిశ్రమ నష్టాల్లో కూరుకు పోయిందన్న సాకు చూపిస్తూ ప్రభుత్వం మూసివేసిందన్నారు. పరిశ్రమ మూసి వేసే సమయానికి చెరకు రైతాంగానికి, కార్మికులకు యాజమాన్యం బకాయిలు పడిందన్నారు. ఈ దశలో రైతులు ఆందోళన చేయగా బకాయిలు చెల్లించిందే గానీ, షుగర్ పరిశ్రమలో పనిచేసిన కార్మికుల బకాయిలు మాత్రం చెల్లించకుండా నిలిపివేసిందన్నారు. 124 ఎకరాల విలువైన భూమి కలిగి వున్న ఫ్యాక్టరీ స్థలాన్ని ఫీజబులిటీ లేదని కుంటి సాకు చూపిస్తూ కారు చౌకగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల పరం చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆ ప్రయత్నాలు మానుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ దివంగత జక్కా వెంకయ్య నాయకత్వంలో అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే తీసుకొచ్చి పరిశ్రమను అమ్మివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకున్నామన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సుగర్ పరిశ్రమ తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. రైతులకు చేసిన హామీ అమలు చేయకపోగా పరిశ్రమకు సంబంధించిన 124 ఎకరాల భూమిని నుడా (నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ) అప్పగించి, అమ్మకం చేసి పరిశ్రమ అప్పులను చెల్లించేందుకు 2023లో ప్రయత్నిం చిందన్నారు. ఎపి చెరకు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు, షుగర్ పరిశ్రమలో షేర్ హోల్డర్లు కొంత మంది కలిసి ప్రభుత్వ ప్రయత్నాన్ని నిలిపివేయశాయన్నారు. గడిచిన ఎన్నికల ప్రచార సమయం కోవూరు చక్కెర పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొస్తామని, బకాయిలు చెల్లిస్తామని, ప్రస్తుత ముఖ్యమంత్రి రైతులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో షుగర్ ఫ్యాక్టరిని వెంటనే, తెర్పించాలని డిమాండ్ చేశారు. అఖిల పక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24న కోవూరు సగుర్ ఫ్యాక్టరీ ఆవరణంలో రైతులందరితో సమావేశం నిర్వహించి, షుగర్ పరిశ్రమ తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కార్యాచరణ రూపొం దిస్తామన్నారు. రైతునాయకులు యర్రం రెడ్డి గోవర్ధన రెడ్డి, ఏ. వి రమణయ్య నాయిడు. హనుమంతరావు, చంద్ర రాజగోపాల్ ములి వెంగయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు బిళ్ళా రఘురామయ్య ఏటూరు శ్రీనివా సులరెడ్డి గండవరపు శేషయ్య పి. మల్లికార్జున పి శ్రీరాములు ఉన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్

బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజాశక్తి -ఉలవపాడు: మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ప్రభుత్వం కారు చౌకగా ఎస్సీ ఎస్టీల భూములను అప్పజెప్పితే ఊరుకొనేది లేదని, తమ భూములు ఇచ్చే ప్రసక్తి లేదంటూ ఆదివారం కరేడులోనే అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. కరేడు ఎంపీపీ స్కూల్ లో రామకష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేనుకుంట కు చెందిన ఎస్.సి లు,ఎస్టీలు సంయుక్తంగా మీటింగ్ నిర్వహిం చారు. గంజి ఎలమంద, సుదర్శి మాల్యాద్రి అధ్యక్ష వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జీ. వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న భూ సేకరణ పట్ల కరేడు గ్రామంలో ఉన్న ఎస్సీలకు, ఎస్సీలకు ఉన్న భయాందోళనలను అధికారులు తొలగించాలని కోరారు. ఇంకా వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ మాట్లాడారు. సిఐటియు నాయకులు గంజి శ్రీనివాసులు, రామకోటయ్య, ఎస్ గిరి, వీసం విజయ్,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఏలూరి నాగార్జున, కత్తి సుజాత, మల్లవరపు అంకమ్మరావు, ఐద్వా మండల నాయకురాలు మల్లవరపు లలితమ్మ, ఎస్ పెంచలమ్మ, చేవూరు లక్ష్మి ఉన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బిట్రగుంట : రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగుచూసింది. పోలీసులు వివరాల మేరకు బోగోలు మండలం తాళ్లూరుకు చెందిన యేసుపోగు మొలకయ్య (45) తనకున్న రెండు ఎకరాల్లో అప్పుచేసి బోర్లు వేశాడు. ఫలితం లేకపోవడంతో నష్టపోయాడు. ఇటీవల తన ఇద్దరు కుమార్తెలకు అప్పుచేసి వివాహం చేశాడు. ఈ నేపథ్యంలో మనస్థాపం చెంది శనివారం సాయంత్రం తన పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన మొలకయ్యను కుటుంబ సభ్యులు చెన్నై ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబసభ్యులకు అప్పగించారు. బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

కందుకూరులో కేక్‌కట్ చేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజా సంక్షేమ ధ్యేయంగా తెలుగు ప్రజల ఉన్నతి లక్ష్యంగా అహర్నిశలు అలుపెరగని కషి చేస్తున్న మహనీయుడు సిఎం నారా చంద్రబాబు నాయుడు అని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని అంకమ్మ తల్లి అమ్మవారి గుడి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకున్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా పార్టీ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన భారీ కేకును నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కట్ చేసి బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద గల అన్నా క్యాంటీన్లో ఎంఎల్‌ఎ స్వయంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంఎల్‌ఎ అన్న క్యాంటీన్ వద్ద భోజనం చేశారు. తొలుత ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, ఆదేశాలతో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్, మరియు స్వర్ణ స్వయంకషి వికలాంగుల పాఠశాల లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా రోగులకు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్,గుర్రం మాల్యాద్రి, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, నాదెళ్ల వెంకటరమణ ఉన్నారు.

పందలపాడులో.. కందుకూరు మండలం పందలపాడులో జాషువా కాలనీలోని రూబెన్ మెమోరియల్ చర్చి ఆవరణలో సిఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడారు. టిడిపి నాయకులు , కార్యకర్తలు కంజుల రామచంద్రారెడ్డి , కంజుల రంగారెడ్డి , పుట్టా వెంకట్రామిరెడ్డి , ఉప సర్పంచ్ వర్ల నరేష్ , గోచిపాతల లింగయ్య , కన్నెదారి బ్రహ్మనాయుడు , గౌడపేరు యోబు , వర్ల జోసఫ్ కిషోర్ , పిల్లిపోగు జయకుమార్ , పిల్లిపోగు విజయ్ కుమార్ , వర్ల నరసింహ రావు , గోచిపాతల ప్రకాశం , వర్ల రాజేష్ బాబు , చేవూరి నాగేశ్వరరావు , వర్ల పేతురు , గోచిపాతల దావీదు , గోచిపాతల నవీన్ , గోచిపాతల అనీల్ ఉన్నారు.

లింగసముద్రం మండలం..

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశానికే ఒక వరం అని టిడిపి నాయ కులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరి గొండ చినబాబి రెడ్డి) పేర్కొన్నారు. ఆదివారంవరిగొండ గ్రామంలోని శ్రీ జ్వాలా ముకి అమ్మవారి ఆలయంలో ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చినబాబి రెడ్డి మా ట్లాడుతూ సీఎం చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని కొ నియాడారు. 75 వ పుట్టినరోజు జరుపుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకు చినబాబి రెడ్డి తన హదపూ ర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : సిఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. .చిన్నపవని టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్ ఆధ్వర్యంలో కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. తిమ్మారెడ్డి పాలెం,యర్రరెడ్డిపాలెం గ్రామాల్లో చంద్రబాబు పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, మాజీ ఎంపీపీ బాలకోటయ్య, టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి, రాజారపు మాలకొండయ్య,మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి,గ్రామ పార్టీ అధ్యక్షులు మోతుకూరు పర్వతాలు, రాళ్లపాడు ప్రాజెక్టు నీటి సంఘం అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు,గాలంకి ప్రసాద్,కిలారి రమణయ్య ఉన్నారు.

తోటపల్లి గూడూరులో..

రాపూరు : రాపూరులోని ఎంపిడిఒ ప్రాంగణంలో టిడిపి మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన ఘనంగా నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పచ్చగిళ్ళ రత్నయ్య, పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు నల్లవడ్ల వెంకట రమణారెడ్డి ఉన్నారు

ఉలవపాడు : సిఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మండల కేంద్రం ఉలవపాడులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాత బస్టాండ్ సెంటర్లో చంద్రబాబు నాయుడు భారీ జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ నాయకులు బొడ్డు. ప్రసాద్, రాచగల్లు. శివకుమార్, షేక్ బాబు, షేక్ ఖాదర్ బాషా, అమ్మనేని రాములు అమరనేని రాములు, సన్నిబోయిన ప్రభావతి, బడితల సాంబమూర్తి, మార్టూరు కోటేశ్వరరావు, సయ్యద్ షాజహాన్ ఉన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామస్తుల గిన కార్యక్రమంలో ముఖ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్యిఅతిథిగా విచ్చేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమనీ, విద్యార్థుల్లో ఉండే అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఇవి దోహదం చేస్తాయని, ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెట్ట ప్రాంతమైన మండలంలోని అన్ని పాఠశాలలోని ఒకటి నుంచి ఐదో తరగతి చదివే విద్యార్థులకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మంచి పాఠశాలల ద్వారానే మంచి సమాజాన్ని నిర్మించగలమని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం జరిగిన విద్యార్థుల ప్రతిభా పాటవాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య, ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సుబ్బరాయుడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పి.ఎస్.బి. శ్రీనివాస్, చిన్నపిల్లల వైద్యురాలు అమరజ్యోతి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, ఎంఆర్ఓ రాజేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కటారి సుధాకర్, మౌనిక, రమేష్ బాబు, మరియమ్మ, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

జిల్లా సరిహద్దు సమీపంలో నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కడప జిల్లా బద్వేల్‌కు చెందిన మల్లి నరసింహులు (26) యాదగాళ్ళ ఝాన్సీ(26) పెంచలకోనలో దైవదర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో మోటార్ బైక్ పై బద్వేల్‌కు వెళ్తూ జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో యువతి అక్కడికక్కడే మృతి చెందగా, వాహనం నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలంను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పలు ప్రార్ధనా మందిరరాలలో ఆదివారం ఘనంగా ఈస్టర్ ఆరాధన ప్రార్థనలు జరిగాయి. అందులో భాగంగానే కోవూరు శారా బి లాక్ మెమోరియల్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ ఆరాధన ప్రార్ధనలు ఘనంగా జరిగాయి. ఈ ప్రార్థనలకు ముఖ్య అతిథిగా రెవరెండ్ డాక్టర్ ప్రేమనాథ్ పాస్టర్ పాల్గొన్నారు. ముందుగా ఉదయకాలపు పునరుద్ధరణ ఆరాధనకు అధ్యక్షులుగ పాస్టర్ రెవరెండ్ డి.రాజేష్ వ్యవహరించారు. వాక్యాసందేశాన్ని దావులూరి దివ్య అందించారు. అనంతరం చర్చి ఆవరణంలో మొక్కలు నాటారు. చర్చి సభ్యులు ఇద్దరికీ బాప్తిసములు పాస్టర్ రాజేష్ ఇచ్చారు. కార్యక్రమంలో పాస్టర్ రాజేష్, ఛైర్మన్ కాకాణి రత్ననంద రావు, వైస్ ఛైర్మన్ మైలా ఫ్రాన్సిస్, సెక్రటరీ తుమ్మలపెంట మోహన్, కోశాధికారి నావూరు కుమార్, సండే స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-దగదర్తి

కోడిపందేల స్థావరాలపై దగదర్తి ఎస్ఐ జంపానీకుమార్ ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పరిధిలోని తురిమెళ్ల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నమని వారి వద్ద నుంచి రూ.1320 నగదును, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరుస్తామన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

వెంగళరావు నగర్‌లోని నవవికాస్ సెంటర్లో డాక్టర్ డి.ఆర్. సేవా సమితి ఆధ్వర్యంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ డి.వినయ్ కుమార్ రెడ్డి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ డి.విద్యాదర్ కుమార్ రెడ్డి ఆర్థిక సహకారంతో రూ.65వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ట్రస్ట్ కార్యనిర్వాహక సభ్యులు నల్లూరి రామకృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ డి.ఆర్. సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డి.ఆర్.సేవాసమితి సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బార్నాడును ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బర్నాడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం తోటి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు బిట్రగుంట వార్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా స్పర్జన రాజ్, సెక్రెటరీగా అరుణ్ కుమార్, ట్రెజరర్ మన్యం శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి భోజనం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : ఈస్టర్ పండుగ సందర్భంగా భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోనీ వారికి భోజనాలను విశ్వనాథరావుపేట పంచాయతీ పెట్రోల్ బంక్ వెనక హై స్కూల్ రోడ్డు లో ఉన్న హల్లెలూయ చర్చ్ పాస్టర్ రెవ. డా. జి.రమేష్ బాబు, సంఘ సభ్యులు సుజన్,సుధాకర్, మిత్రా, దావీదు, రవీంద్ర, ఆశీర్వాదం, ప్రేమ్, అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవానీ చర్చి సంఘస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

దామిశెట్టికి వైసిపి నాయకుల సంతాపం

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకులు దానిశెట్టి శ్రీనివాసులు మరణం వారి కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరనిలోటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్.సురేష్ బాబు పేర్కొన్నారు. సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వైద్య శిబిరం

ప్రజాశక్తి-సంగం : సంగం మసీదు సెంటర్ సమీపంలో ఉన్న శ్రీనివాసా ప్రథమ చికిత్సాలయంలో పిఎంపి డాక్టర్ జగన్మోహన్ మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా డాక్టర్లను సన్మానించారు. శిబిరంలో డాక్టర్ మాదలా వెంకట తరుణ్, డాక్టర్ దుగ్గుబోయిన వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీచేశారు. గ్రామీణప్రాంతాల్లో వైద్యశిబిరాలు మరెన్నో ఏర్పాటు చేస్తామన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

- డిఎఫ్ఒ వి.శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్ లీకేజీ, పెట్రోల్, డీజల్ లీకేజీ తదితర కారణాల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వేసవి కాలంలో మరీ ఎక్కువగా అగ్నిప్రమాదాలు ఏర్పడటం గమనిస్తుంటాం. అటువంటి అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జాతీయ స్థాయిలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రభుత్వం క్రమంతప్పకుండా ప్రతేడాది అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహిస్తున్నారు. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా నిలువరించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ అధికారి వి.శ్రీనివాసరెడ్డి మాటల్లో..

ప్రశ్న. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకోని ప్రభుత్వం విడుదల చేసిన సరికొత్త నినాదం ఏమిటీ..? అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏమైనా నిర్వహించారా..?

జవాబు. ప్రతేడాది లానే ఈ ఏడాది కూడా ప్రభుత్వం 'అగ్ని భద్రతను నిర్ధారించండి.. దేశాభివృద్ధికి సహకరించండి' అన్న సరికొత్త నినాదాన్ని విడుదల చేసింది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్, వంట గ్యాస్ లీకేజీ వంటి వాటి వల్ల అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి వైద్యశాలలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, కర్మాగారాలు తదితర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాం.

ప్రశ్న. వంట గదిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ..?

జవాబు. వంట గదిలో గ్యాస్ లీకేజీ అయినట్లు అనుమానం వస్తే ఆందోళనకు గురి కాకుండా తక్షణమే గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలి. ఎటువంటి పరిస్థితుల్లో ఎలెక్ట్రికల్ స్విచ్‌లు ఆన్ చేయడం, ఆపివేయడం వంటివి చేయరాదు. ఇంటిలోని దేవుడి గదిలో దీపాలు వెలుగుతున్నా, అగరబత్తీలు వెలుగుతున్నా ఆర్పివేయాలి. గాలి, వెలుతురు కోసం వంటగదికి సంబంధించిన కిటికీలతోపాటు ఇంటిలోని అన్ని కిటికీ తలుపులు తెరవాలి. ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే ఆందోళన చెందకుండా తడిగుడ్డతో గ్యాస్ సిలిండర్‌ను చుట్టివేయాలి. వెంటనే గ్యాస్ సిలిండర్‌ను వంట గది నుంచి ఖాళీ స్థలానికి తీసుకోచ్చి పెట్టాలి. ఎల్‌పిజి గ్యాస్‌కు సంబంధించిన సహాయం కోసం 1906కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలి. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101, 102 టోల్‌ఫ్రీ నెంబరు ఫోన్ చేసి సమాచారం అందజేయాలి.

ప్రశ్న. విద్యుత్‌కు సంబంధించిన షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవిస్తే తీవ్రతను తగ్గించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి..?

జవాబు. అతుకులు కలిగిన విద్యుత్ తీగలను, లూజ్ వైరింగ్‌ను ఎటువంటి పరిస్థితుల్లో వాడరాదు. ప్లగ్ లేని వైర్ చివరలను సాకెట్‌లో ఉంచకూడదు. విద్యుత్తు ద్వారా పని చేసే రిఫ్రిజిరేటర్‌లను, ఒవెన్‌లను వంటగదిలో వీలైనంత వరకు ఉంచరాదు. ఒక వేళ ఉంచాల్సి వస్తే వాటిని ధారళమైన గాలి, వెలుతురు ప్రసరించే ప్రాంతంలో ఉంచాలి. విద్యుత్తు సరఫరా చేసే వైర్లను కార్పెట్ల కింద, చాపల కింద ఎటువంటి పరిస్థితుల్లో ఉంచరాదు. అనుకోని విధంగా ఆ వైర్లపై కాలు వేస్తే విద్యుతు షాక్ కొట్టే ప్రమాదం ఉంది. అధిక ఓల్టేజీ నుంచి రక్షణ పొందేందుకు సరైన, నాణ్యమైన ఫ్యూజ్ క్యారేర్లను, ఎంసిబిలను వినియోగించాల్సి ఉంది. అధిక వోల్టేజీ విద్యుత్తు ఉపకరణాలు వినియోగించాల్సి వస్తే ఎర్తింగ్ విధిగా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్తు పరికరాలు నిప్పంటుకున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటితో వాటిని ఆర్పరాదు. విద్యుత్తు ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని కాపాడే సమయంలో రబ్బరు గ్లౌజులు, పొడవైన, ఎండిపోయిన కర్రను వాడాలి. విద్యుత్తు వల్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తే కరెంట్ సరఫరా నిలిపివేయాలి. మంటలను పొడి ఇసుకతో, కార్బన్ డై ఆక్సైడ్ ఎక్స్‌టింగ్ విషర్‌తో అగ్ని ప్రమాదాలను అదుపు చేయవచ్చు. విద్యుత్తుకు సంబంధించి ఎలాంటి సహాయానికైనా 1921కి ఫోన్ చేయాలి.

ముఖాముఖి

ప్రశ్న. హోటల్స్, షాపింగ్ మాల్స్, కార్పొరేట్ ఆసుపత్రిలల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు, ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా నివారించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి..?

జవాబు. హోటల్స్, షాపింగ్ మాల్స్, కార్పొరేట్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలంటే ముందు అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో నివారించేందుకు వినియోగించే అగ్నిమాపక నివారణ గ్యాస్ సిలిండర్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి అంతస్తులో మెట్ల వద్ద, ద్వారాల వద్ద అగ్నిమాపక పరికరా స్థానం తెలిపే ఎస్కేప్ ప్లాన్ ఉంచాలి. ఎయిర్ కండిషనింగ్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు డ్యాంపర్స్‌ను ఏర్పాటు చేయాలి. ఆటో మేటిక్ డిటెక్షన్ సిస్టంను అనుసంధానం చేయాలి. ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఫైర్ ఎక్విప్‌మెంట్ వాడటంపై శిక్షణ ఇవ్వాలి. అగ్నిమాపక వారాత్సవాల్లో భాగంగా మాక్‌డ్రిల్ ఏర్పాటు చేసి అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో ఆందోళనకు గురికాకుండా ఏ విధంగా ప్రవర్తించాలో అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న. అగ్నిమాపక వారోత్సవాలల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలు ఎన్ని రోజులు నిర్వహించారు..?

జవాబు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా జిల్లా వ్యాప్తంగా అగ్నిమాపక వార్సోవాలు నిర్వహించాం. ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించాం. ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేయడం, గోడపత్రికలు విడుదల, అవగాహన కార్యాక్రమాలు వంటివి చేపట్టాం.

మ్యూజిక్‌లో వరల్డ్ రికార్డ్

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలంలోని పడుగుపాడులో నివాసముంటున్న తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణానికి చెందిన మెకనూరి శ్యామ్ అనే యువకుడు అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. గతంలో షార్ ఉద్యోగం చేస్తున్న సమయంలో ఆయన, మ్యూజిక్‌పై ఉన్న అపారమైన ఆసక్తిని ప్రపంచస్థాయిలో చాటారు. అందుకు అవసరమైన మ్యూజిక్ పరికరాలను తన భార్య బ్యూల పర్సిస్ చొరవతో చెన్నై వెళ్లి కొనుగోలు చేసుకొన్నారు. తనకి ఈ అవార్డ్ రావడానికి ఎంతోకృషి చేసి ఇప్పుడు అవార్డు అందుకొనే సమయంలో తమ మధ్య లేకపోవడం బాధకరమని శ్యామ్ ఆవేదన వ్యక్తంచేశారు. 2024 డిసెంబర్ 1న విజయవాడలో హోలెల్ మ్యూజిక్ స్కూల్ డైరెక్టర్ పాస్టర్ అగస్టిన్ దండంగి ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కోసం జరిగిన అంతర్జాతీయ ఈవెంట్లో మెకనూరి శ్యామ్ పాల్గొన్నారు. ఎనిమిది దేశాల నుండి వచ్చిన 1046 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కాగా, ఒక గంట పాటు కీబోర్డ్ వాయించి వీడియోల రూపంలో ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేశారు. ఆ వీడియోలను గిన్నిస్ ప్రతినిధులు పరిశీలించి, రికార్డు అర్హులుగా ఎంపిక చేశారు. ఈ ఘనతకు గుర్తుగా మెకనూరి శ్యామ్‌కు ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాదులో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వేడుకలో మెడల్, సర్టిఫికెట్‌ను పాస్టర్ అగస్టిన్ దండంగి ప్రదానం చేశారు. ప్రపంచస్థాయి కీర్తి పొందడంతో పలువురు ఆయన్ను అభినందించారు.

పలుచోట్ల సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అపారమైన అనుభవం, సమర్ధవంతమైన పాలనతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు అందించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆత్మకూరు పట్టణం మార్కెట్ యార్డ్ ఆవరణలో తరలిరాగా ఆగమ శాస్త్ర పండితులు, దేవాదాయ శాఖ అధికారులు సమక్షంలో సిఎం చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు దీర్ఘాయుష్షును కోరుతూ అత్యంత వైభవంగా మహా హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుమారు 8వేల మంది పేదలకు వస్త్రాలు పంపిణీ చేశామని, ప్రతి ఒక్కరికీ టిటిడి ప్రసాదం లడ్డును అందించే అరుదైన కార్యక్రమాన్ని కూడా చేపట్టినట్లు తెలిపారు. అనంతరం దేవాదాయ శాఖ జోనల్ అధికారి, శ్రీకాళహస్తి ఇఒ బాపిరెడ్డితో కలిసి వేద పండితులకు సంభావన చెక్కులను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, గిరినాయుడు, ధనుంజయ రెడ్డి, సివిల్ సప్లయిస్ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి, జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, వేలాది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని టిడిపి కార్యాలయంలో వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో టిడిపి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు సిఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇందుకూరుపేట ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి పొన్నబోయిన చెంచు కిషోర్ బాబు ఆధ్వర్యంలో పొన్నూరు గ్రామంలోని గిరిజన కాలనీలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల మధ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో జగదేవిపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు గంపల అనిల్, మునగాల రంగారావు, ముంగర గోపాల్ యాదవ్, పియల్ రావు, మధుసూదన్ రెడ్డి, బొద్దుకూరు సుధాకర్, బాల బొమ్మ వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాజీ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతికుమారి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రూపకర్త, ప్రియతమ నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదినం రోజు ఉదయగిరి ప్రాంత నాయకుల కోరిక మేరకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్మాణానికి నిర్ణయం తీసుకొన్నట్లు వారు తెలిపారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, ఎస్‌సి సెల్ నాయకులు రాజా, నరసింహులు, బొజ్జ నరసింహులు, లియాఖత్, రోశయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రం బాగుండాలన్నా, భవిష్యత్ తరాలు బాగుండాలన్నా, సిఎంగా నారా చంద్రబాబు నాయుడు ఉండాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ సారధి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో కావలి పట్టణ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో రోగులకు, చికిత్స పొందుతున్న వారికి, గర్భిణీ మహిళకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నందు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేసి అందరికీ మంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర మండల తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పోక మహేష్, వేమూరి మధు, నాదెళ్ల రాజా, తెల్లగొర్ల వెంకటయ్య, వై.వెంకటేశ్వర్ రెడ్డి, వై.మాలకొండ రెడ్డి, తాతపూడి లాభాన్, కొనిగిపోగు వెంగయ్య, గంగవరపు శివరామయ్య, మానం కొండలరావు యాదవ్, గుర్రం గోపి, పీరయ్య, ఆవుల అరుణ, శాంతమ్మ, వరలక్ష్మమ్మ, జానీ బాయ్, ఆరె కొండ వెంకటరత్నం, ఎం.తిరుపతిరెడ్డి, బాలచంద్ర, బక్క ఆదాం, పోతల రవి, పచ్చవ తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం సీతారాంపురం బస్టాండ్ సెంటర్లో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, టిడిపి నాయకులు, దేవర వెంకటేశ్వర్లు, పసుపులేటి వికాస్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు కేకును మండల మాజీ కన్వీనర్ ముత్తంశెట్టి చెన్నకేశవులు, మండల సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డిల చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు, ఎస్.రాజశేఖర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేష్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నేలటూరి జాషువా, మండల జనసేన నాయకుడు, భోగినేని కాశీ రత్తయ్య, ఊర చెరువు సాగునీటి సంఘం చైర్మన్ నీలిరత్తయ్య, నాయకులు ఇజ్రాయిల్, శేఖర్, మహాలక్ష్మి, రఘురామయ్య, తిరుపతయ్య, ఏడుకొండలు, పెద్ద గౌస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : టిడిపి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంగమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేసి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎస్‌సి బాలికల వసతి గృహంలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు కోటు కరుణాకర్ రెడ్డి, కర్నాటి రవీంద్రారెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, వెంగారెడ్డిపాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, అన్నారెడ్డి పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులు రెడ్డి, కాకు మధుసూదన్ యాదవ్, పట్టాభిరామిరెడ్డి విజయ్ చంద్ర, విజయ కృష్ణారెడ్డి, మంజుల నాయుడు, దయాకర్ గౌడ్, భీమేశ్వర రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రఘురామయ్య, సత్యం, శేషయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : నవ్యాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం హిందూ, ముస్లిం, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. బస్టాండ్ సెంటర్‌లో టిడిపి మండలాధ్యక్షులు జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రాహ్మణపల్లిలో బిజివేముల సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పొంగూరులో ఏలూరు రామచంద్రయ్య, గుర్రం వెంకటేశ్వర్లు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు నారాయణ, మాజీ ఎంపిపి కటారి రమణయ్య, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నరెడ్డి, మాజీ ఎంపిపి కె.శ్రీనివాసులు నాయుడు, నాయకులు కందమనేని నాగేశ్వరరావు, మల్లు స్వాతిరెడ్డి, గంగినేని శ్రీనివాసులు నాయుడు, మధుసూదన్ రెడ్డి, చంద్రబాబు, చాబోలు సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, శివప్రసాద్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో కేక్ కటింగ్ చేశారు. తదనంతరం ఆత్మకూరులో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి, తెలుగు తమ్ముళ్లతో కలసి, ద్విచక్ర వాహానాలలో ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి కార్యకర్తలందరూ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : తన మేధస్సుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో నారా చంద్రబాబు నాయుడు నిత్యం శ్రమిస్తున్నాడని టౌన్ కన్వీనర్ ఎం.వి శేషయ్య పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం బెజవాడ గోపాల్ రెడ్డి పార్క్ సెంటర్‌లో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి, తాళ్ల వైష్ణవి, వింజం రామానాయుడు, పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్, సుధీర్ బాబు, కాంట్రా రఘురాం నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కాకుల మాధవరావు, తిరుపతి రెడ్డి, విజయ్ యాదవ్, నుకసాని శ్రీనివాసులు యాదవ్, ఎల్ కిషోర్, శ్రీధర్, బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోగోలు లో మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయనతో నాగరాజు ,మాకా, వెంకట్రావు, బోగిరి ప్రభాకర్, పుచ్చకాయల రమేష్, సుభాని, ఎస్ ఎస్ యాదవ్, పోతల సీనయ్య పాల్గొన్నారు.

10న జెవివి కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న జెవివి నాయకులు

కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ జన విజ్ఞాన వేదికలోకి యువ కార్యకర్తలను తీసుకురావాలని, జిల్లాస్థాయి 'ఒక్కరోజు శిక్షణ తరగతుల' ను కావలి పట్టణంలో నిర్వహించాలని, జెవివి పుస్తక పాదయాత్ర ద్వారా, చర్చా వేదికల (స్టడీ సర్కిల్స్) ద్వారా కార్యకర్తలను తయారు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మే 3వ తేదీన కావలి ఆర్‌టిసి బస్టాండ్ వద్ద కావలి పట్టణ జెవివి ఆధ్వర్యంలో 'ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం', మే 10వ తేదీన కావలి పట్టణంలో 'ఒక్కరోజు జిల్లాస్థాయి జెవివి శిక్షణ కార్యక్రమం' నిర్వహించాలని తీర్మానం చేసినట్లు తెలియజేశారు. సమావేశంలో జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి. కళ్యాణి, జిల్లా కార్యదర్శి వేములపాటి. మాధవ, కావలి పట్టణ జెవివి ఉపాధ్యక్షులు కె. హరినారపరెడ్డి, శ్రీకర్ల.వెంకయ్య, ఎస్‌కె ఖాదర్ భాషా, సి.కల్లయ్య, సహాయ కార్యదర్శులు సి. శారద, గుణకల. శివయ్య, కార్యవర్గ సభ్యులు ఆళ్ల. కోటేశ్వరరావు, అమిరిశెట్టి.హజరతయ్య, ఎం.వి.ఎన్. ప్రసాద్, జెవివి శ్రేయోభిలాషి మొగిలిశెట్టి. జమున తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఎంఆర్‌పిఎస్ నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కలిగిరి

30యేళ్ల మంద కృష్ణ మాదిగ పోరాటం, చంద్రబాబు, మోడీ సహకారంతోనే ఆర్డినెన్స్ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఎస్‌సి వర్గీకరణను అమలు చేసి, 59శాతం ఉపకులాలకు జనాభా దమాషా ప్రకారం న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిఒ తేవడంతో ఎంఆర్‌పిఎస్ నాయకులు కలిగిరిలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూల మాలలేసి, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఎఫ్ ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులు గోసాల కొండల రావు మాట్లాడుతూ 70యేళ్లుగా మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి 30యేళ్లుగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎంఆర్‌పిఎస్ చేసిన పోరాటం, స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమంగా నిలిచిందన్నారు. ఎన్నో సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండాలనే నిజాయితీ, నిబద్ధత ఉందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్, ఎంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the III Addl. District Judge : Nellore
E.P.No. 523 / 2023
Arbitration Case No.834/2021
M/s. **Shriram City Union Finance Ltd.,**
Branch Office at Nellore-1,
Rep.by its G.P.A. Holder A.Ramana Reddy
- Petitioner / Award Holder
Vs
1. Karakambaka Murali
and 4 others - J.Drs / Respondents
Notice
To,
JDR-1. **Karakambaka Murali,**
S/o **Srinivasulu,** R R Nagar,
Opp: K M Hospital, Iskapalem,
Buchireddypalem, Nellore (Dt).
JDR-4. **K. Srinivasulu,**
S/o **Ramanaiah,** R R Nagar,
Opp: K M Hospital, Iskapalem,
Buchireddypalem, Nellore (Dt).
పై నెంబరున అవార్డు హోల్డర్ జప్తుకాబడిన 1, 4వ జె.డి.ఆర్స్ తాలూకా స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ నోటీసు (66 నోటీసు) నిమిత్తము **తే29-04-2025**దికి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్‌కె.అబ్దుల్ సమత్, బి.కాం., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.